

2 లో..

బుద్ధ వనములో విదేశీయుల సందడి

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

శనివారం 29 నవంబర్ 2025 పేజీలు : 14



## నామినేషన్ ప్రక్రియ

# సజావుగా జరగాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



తుంగతుర్తి, నవంబర్ 28,(ప్రజా జ్యోతి)

సర్పంచ్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ సజావుగా జరిగేలా రిటర్నింగ్ అధికారులు చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం తుంగతుర్తి మండల కేంద్రంలోని ...మిగతా 2లో

## ఉన్నత చదువు చదివితే విద్యార్థులు అన్ని

# రంగాలలో రాణిస్తారు

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి


కేజీబీవీ బాలికల పాఠశాల మరియు జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనికి చేసిన జిల్లా కలెక్టర్





6 లో..

నల్గొండ నవంబర్ 28(ప్రజా జ్యోతి ప్రతినిధి): సమయానికి విలువనిచ్చి చదివితే అన్ని రంగాల్లో రాణిస్తారని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి విద్యార్థినిలతో అన్నారు. ఉపాధ్యాయురాలు వలే జిల్లా కలెక్టర్ విద్యార్థినిలకు గణితం బోధించి మినీ క్లాక్ గురించి ప్రశ్నలు అడిగి జవాబులు చెప్పిన వారికి చాక్లెట్స్ పంపిణీ చేశారు.



## శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి సన్నిధిలో అమ్మవారికి ఊంజల్ సేవ ....

6



## ఎప్పుడొచ్చాడు కాదు డబ్బులు ఖర్చు

# పెట్టాడా..! గెలిచాడా అన్నదే ముఖ్యం...!

డబ్బులు ఖర్చు పెట్టే అభ్యర్థుల కోసం ఆరా తీస్తున్న రాజకీయ పార్టీలు

రిజర్వేషన్ల మార్పుతో కొందరు నాయకుల ఆశలు గల్లంతు



2



## క్రీడలు మానసిక

# ఉల్లాసాన్ని, శారీరక సామర్థ్యం, పెంపొందిస్తాయి

క్రీడలు యువతనీ సరైన దిశగా నడిపిస్తాయి

క్రీడలలో గెలుపు ఓటములు సహజం

విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలి

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

2 లో..

# నామినేషన్ ప్రక్రియ సజావుగా జరగాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**




(మొదటి పేజీ తరువాయి)

గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎన్నికల నామినేషన్ ప్రక్రియను పరిశీలించి మాట్లాడారు. నామినేషన్ స్వీకరణ కేంద్రంలోనికి అభ్యర్థులతో పాటు మరో ఇద్దరిని మాత్రమే అనుమతించాలని అలాగే వాహనాలు 100 మీటర్ల దూరంలో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. అభ్యర్థులకు నామినేషన్ ప్రక్రియలో ఎలాంటి సందేహాలు ఉన్నా హెల్ప్ డేస్క్ ద్వారా నివృత్తి చేసుకోవాలని ఎలాంటి తప్పుల కు ఆస్కారం లేకుండా జాగ్రత్తగా అధికారులు విధులు నిర్వహించాలని అన్నారు. గ్రామాల వారీగా స్వీకరించిన నామినేషన్ పత్రాలను వేర్వేరుగా భద్రపరచాలని అన్నారు. ఆయన వెంట ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు అనీష, రవి, ఆర్డీవో వేణు మాధవరావు, తాహసిల్దార్ దయానందం, ఎంపీడీవో శేష్ కుమార్, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు, ఎస్సై కాంతి కుమార్, ఆర్ఐలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధ వనములో విదేశీయుల సందడి

**నాగర్జునసాగర్ నవంబర్ 28 ప్రజా జ్యోతి**

బుద్ధ వనంలో శుక్రవారం విదేశీయుల సందడి నెలకొంది. అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ సందర్శనలో భాగంగా స్విట్జర్లాండ్, ఆస్ట్రేలియా, ఫ్రాన్సిస్ దేశాలకు చెందిన బౌద్ధ విదేశీయుల బృందం సాగర్లోని తెలంగాణ టూరిజం విజయ విహార్ గెస్ట్ హౌస్ లో బస చేశారు. సాగర్ సందర్శనలో భాగంగా బుద్ధవనాన్ని విదేశీయుల బృందం సందర్శించింది. దీనిలో భాగంగా మహా మహా స్తూపం అంతర్భాగంలోని ఆచార్య నాగార్జున విగ్రహం చుట్టూ పరిక్రమలు చేశారు. అనంతరం మహా స్తూపం లోని ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతులను ను వెలిగించి ధ్యానం చేశారు. శుక్రవారం నాగర్జున కొండ మ్యూజియానికి సెలవు కావడంతో శనివారం ఈ బృందం నాగార్జునకొండ మ్యూజియాన్ని సందర్శించనుంది. కాగా శుక్రవారం బుద్ధ వనాని థాయిలాండ్ దేశానికి చెందిన వాట్ థాయ్ బోధగయ బౌద్ధ విహారానికి చెందిన బౌద్ధ మత గురువులు బుద్ధ వనాన్ని సందర్శించారు. వీరికి బుద్ధవనం అధికారులు శాసన, రవిచంద్రలు బుద్ధవనం విశేషాలను తెలియచేసి బ్రోచర్లను అందజేశారు.




# ఎప్పుడొచ్చాడు కాదు డబ్బులు ఖర్చు పెట్టాడా..! గెలిచాడా అన్నదే ముఖ్యం...!

**డబ్బులు ఖర్చు పెట్టే అభ్యర్థుల కోసం ఆరా తీస్తున్న రాజకీయ పార్టీలు**

**రిజర్వేషన్ల మార్పుతో కొందరు నాయకుల ఆశలు గల్లంతు**

**సంస్థాన్ నారాయణపురం,**

నవంబర్ 28, (ప్రజాజ్యోతి) : ఎప్పుడొచ్చాడు అన్నది కాదు.. ఎన్నికల్లో గెలిచాడా లేదా అన్నదే ముఖ్యం అన్నట్టుగా రాజకీయాలు మారిపోయాయి. గ్రామ పంచాయతీ సర్పంచ్ల ఎన్నికల్లో ఈ సినిమా డైలాగు పరిస్థితి గ్రామాలలో నెలకొన్నది. ఎప్పుడొచ్చాడు కాదు, ఖర్చు పెట్టాడా..!, మందు పంచాడా..! ఎన్నికల్లో సర్పంచ్ గా గెలిచాడా లేదా అన్నదే నేడు రాజకీయ పార్టీల పరమావధిగా మారిపోయింది. రాజకీయ పార్టీలు ప్రజలు ఈ సూత్రాన్ని నిలువెల్లా వంట పట్టించుకోవడంతో ఎన్నికలు ఆ విధంగానే నడుస్తూ వస్తున్నాయి. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచులు వార్డు సభ్యులుగా ఎక్కువ డబ్బులు ఖర్చు పెట్టే అభ్యర్థుల కోసం రాజకీయ పార్టీలు ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. గెలుపే లక్ష్యంగా అత్యధికంగా ఖర్చు పెట్టే అభ్యర్థులు కావాలని పార్టీలు వేట కొనసాగిస్తున్నాయి. అన్ని పార్టీలు ఇప్పటికే సమావేశాలు నిర్వహించి ఒక్కో గ్రామానికి ఇద్దరు ముగ్గురు చొప్పున డబ్బులు వెదజల్లి ఓట్లు పట్టే అభ్యర్థులను ఎంపిక చేస్తున్నట్లుగా తెలుస్తుంది. రాజకీయాలతో అంతగా సంబంధం లేకున్నా డబ్బులు ఖర్చు పెట్టే స్తోమత ఉండి మంచి పేరున్న అభ్యర్థుల కోసం వెతుకులాట సాగిస్తున్నట్లుగా తెలుస్తుంది. ఎన్నికల్లో గెలవాలంటే మంచి పేరుతో పాటు డబ్బులు ఖర్చు పెట్టాల్సిన అవసరం నేటి పరిస్థితుల్లో తప్పనిసరిగా మారిపోయింది. ఒకప్పుడు గ్రామానికి సేవ చేసే వ్యక్తులను పోటీకి దించాలని కోరే రాజకీయ పార్టీలు ప్రజలు నేడు డబ్బులు ఖర్చు పెట్టి గెలిచే అభ్యర్థి కావాలని కోరుతుండటం వింతగా మారిపోయింది. ప్రజలు సైతం గ్రామానికి సేవ చేసే వ్యక్తి అవునా కాదా అని ఆలోచించకుండా ఎన్నికల వరకే ఖర్చు పెడతాడా లేదా అని ఆలోచించడం పరిపాటిగా మారింది.



**రిజర్వేషన్ల మార్పుతో నాయకుల ఆశలు గల్లంతు**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అనుకున్న రిజర్వేషన్ రాకపోవడంతో ఎన్నికల్లో పోటీ చేయాలని ఆశపడుతూ వచ్చిన పలువురు నాయకుల ఆశలు గల్లంతయిపోయాయి. పలు గ్రామాలలో బిసి, ఎస్సి, జనరల్ స్థానాల రిజర్వేషన్లలో అవకాశాలు దక్కుతాయని ఆశిస్తూ వచ్చిన నాయకులకు అనుకున్న రిజర్వేషన్ రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. మరికొన్నిచోట్ల పురుషులకు బదులుగా మహిళలకు రావడంతో పోటీ చేయాలా వద్దాలే ఆలోచనలో పడిపోయినట్లుగా తెలుస్తుంది. చిల్లాపురంలో పలువురు బిసి యువ నాయకులు సర్పంచ్ పదవి రిజర్వేషన్ తమకు అనుకూలంగా వస్తుందని ఎంతో ఆశపడ్డారు. కానీ ఆ గ్రామం ఎస్సీ రిజర్వేషన్ కావడంతో వారి ఆశలన్నీ గల్లంతయ్యాయి. ఇలా పలు గ్రామాలలో నాయకుల పరిస్థితి తారు మారయింది. గిరిజన తండాలలో మాత్రం పూర్తిస్థాయిలో వారికి రిజర్వేషన్లు దక్కడం తో నాయకులలో సంతోషంగానే ఉన్నట్లుగా తెలుస్తుంది. పురుషులకు బదులు మహిళలు మహిళలకు బదులు పురుషుల స్థానాల మార్పు తప్ప ఇతర రిజర్వేషన్లు లేకపోవడం వారికి కలిసి వచ్చింది. మండలంలో 14 గిరిజన గ్రామపంచాయతీ ఉండడం వారికి కలిసి వచ్చిన అంశముగా మారిపోయింది. 31 గ్రామపంచాయతీలో ఉన్న సంస్థ నారాయణపురం మండలంలో బీసీలకే నాలుగు స్థానాలు కేటాయించడంతో అనుకున్నన్నీ స్థానాలు దక్కకపోవడం బీసీ వర్గాలకు కొంత నిరాశను మిగిలించింది అని చెప్పవచ్చు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక సామర్థ్యం, పెంపొందిస్తాయి

**క్రీడలు యువతనీ సరైన దిశగా నడిపిస్తాయి**

**క్రీడలలో గెలుపు ఓటములు సహజం**

**విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలి**

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**నల్గొండ నవంబర్ 28 (ప్రజా జ్యోతి)**

క్రీడలు మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వంతో పాటు క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తుందని జిల్లా ఎస్పి అన్నారు. నల్గొండ పట్టణ కేంద్రంలోని డాన్ బోస్కో పాఠశాలలో నిర్వహించిన ఇంటర్ కాలేజ్ గేమ్స్ ప్రారంభ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. క్రీడలు క్రమశిక్షణ, టీమ్వర్క్, సహనాన్ని పెంపొందిస్తాయని అన్నారు. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని ఇచ్చే క్రీడలు యువతనీ సరైన దిశగా నడిపిస్తాయన్నారు. క్రీడల్లో గెలుపోవటములు సహజం ఓటమి గెలుపుకు నాంది అన్నారు. అలాగే చెడు వ్యాసనాలకు బానిస కాకుండా ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలని అన్నారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజం అని, వాటి నుండి నేర్చుకుంటూ క్రీడా నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శివరాం రెడ్డి, వన్ టౌన్ సి.ఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్.ఐ సైదులు, సిబ్బంది ప్రిన్సిపల్ బాల శౌరి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# నామినేషన్ వేసే ప్రతి అభ్యర్థి కొత్త ఖాతా తీసుకోవాలి

### మండలంలోని గ్రామాలను ఐదు క్లస్టర్లుగా విభజన ఎంపీడీవో జగదీష్ కుమార్

**మఠంపల్లి నవంబర్ 28 (ప్రజాజ్యోతి)**

గ్రామపంచాయతీ రెండవ సాధారణ ఎన్నికలకు సంబంధించి మఠంపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జగదీష్ కుమార్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలు మూడవ విడత లో ఎన్నికలు నిర్వహణ జరుగుతుంది. దీనికిగాను



మండలంలో గల 29 గ్రామ పంచాయతీల సర్పంచులు 254 వార్డులకు నామినేషన్ల స్వీకరణకుగాను మొత్తం ఐదు క్లస్టర్లు ఏర్పాటు చేసి ఆ క్లస్టర్ పరిధిలో ఉన్న గ్రామపంచాయతీలు ఒకే చోట నామినేషన్లు సమర్పించాల్సి ఉంటుంది. మఠంపల్లి గ్రామపంచాయతీ క్లస్టర్ నందు బక్కమంతులు గూడెం, చౌటపల్లి, రఘునాథపాలెం, గుండ్లపల్లి మరియు మఠంపల్లి గ్రామ పంచాయతీల నామినేషన్ల స్వీకరణ జరుగుతుంది. పెదవీడు గ్రామపంచాయతీ నందు పెదవీడు,సుల్తాన్పూర్ తండ, మట్టపల్లి,గుర్రంపోడు తండ, కృష్ణ తండ, రామచంద్రపురం, అవిరేనికుంట తండ మరియు భీమ్లా తండ గ్రామ పంచాయతీల నామినేషన్లు జరుగుతుంది. వరదాపురం గ్రామపంచాయతీ నందు లాలి తండ,మంచ్య తండ, వరదాపురం, చెన్నాయి పాలెం, కింది తండ మరియు తుమ్మల తండ గ్రామ పంచాయతీల నామినేషన్ల స్వీకరణ జరుగుతుంది. బిల్యా నాయక్ తండ గ్రామపంచాయతీ నందు బిల్యా నాయక్ తండ,పాత దొనబండ తండ,కొత్త దొనబండ తండ,కాలువ పల్లి తండ, మరియు బాదవ తండ గ్రామపంచాయతీల నామినేషన్ల స్వీకరణ జరుగుతుంది. యాతవాకిళ్ళ గ్రామపంచాయతీ నందు యాతవాకిళ్ళ,హనుమంతుల గూడెం, కామంచికుంట తండ, మరియు అల్లీపురం గ్రామపంచాయతీల నామినేషన్ల స్వీకరణ జరుగుతుందనీ, సర్పంచ్ మరియు వార్డు సభ్యులుగా పోటీ చేసేవారు తప్పనిసరిగా కొత్త అకౌంట్ ఓపెన్ చేసి దాంతో పాటుగా కుల ధృవీకరణ పత్రం 4 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు ఓటరు గుర్తింపు కార్డు నో డ్యూస్ సర్టిఫికెట్ తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుందని ఎంపీడీవో జగదీష్ కుమార్ తెలిపారు.

# ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్న టీజీటీ పోస్టు

**గుండాల, నవంబర్ 28 (ప్రజా జ్యోతి):**

గుండాల మండలంలోని ఆదర్శ పాఠశాలలో హిందీ (టి.జి.టి) పోస్టు ఖాళీగా ఉన్నట్లు ప్రిన్సిపల్ జి. రాములు ప్రకటనలో తెలిపారు.

దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు హిందీ పండిత్ కోర్సు పూర్తి చేసి ఉండాలి.

నెలవారి వేతనం: ?18,200/-

దరఖాస్తు చివరి తేదీ: 02-12-2025 లోపు

ఆసక్తి గల అభ్యర్థులు ఆదర్శ పాఠశాలలో ప్రత్యక్షంగా దరఖాస్తు చేసుకోవాలి అని ప్రిన్సిపల్ తెలిపారు.



# అణగారిన వర్గాల కోసం పూలే రాజీలేని పోరాటం

### బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే
### కోదాడలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి
### కాంగ్రెస్ నాయకులు గుండెపంగు రమేష్

**కోదాడ టౌన్, నవంబర్ 27(ప్రజా జ్యోతి):**



?మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి ని శుక్రవారం కోదాడ పట్టణంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. నాయకులు గుండెపంగు రమేష్ ఆధ్వర్యంలో హుజూర్నగర్







రోడ్డులోని అమ్మ మెడికల్ ఏజెన్సీ వద్ద పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ?ఈ సందర్భంగా గుండెపంగు రమేష్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన పూలే అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన కోసం చివరి వరకు రాజీలేని పోరాటం చేశారని ఆయన సేవలను కొనియాడారు. మహిళల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, విద్యే నవ నాగరికతకు పునాది అని ఆయన చేసిన బోధన నేటి తరానికి ఆదర్శప్రాయమని తెలిపారు. సమాజం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన ఆ మహాత్ముడి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంధం పాండు, కాంపాటి. శ్రీను, పంది తిరుపతయ్య, గంధ రంగయ్య, కత్తి సైదులు, బాజన్, కాంపాటి పుల్లయ్య, పిడమర్తి గాంధీ, పాలడుగు సంజీవ్, గంధం జాని, కుడుముల రాంబాబు, ఖాజా గౌడ్, కారుమంచి శ్రీనివాసరావు,దాదావాలి, ఫిరోజ్,రఫీ, పిడతల శ్రీను, రజని, కుడుముల రాజు,గండెపంగు రవి, వీరబాబు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల క్లస్టర్ కేంద్రాల పరిశీలన

### ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ ఐఏఎస్ గౌతమి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం లోని కొల్లూరు , సారాజిపేట గ్రామాలలో ఒకే నామినేషన్ క్లస్టర్ లను ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ ఐఏఎస్ గౌతమి శుక్రవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, ఎమ్మార్వో ఆంజనేయులు, సి ఐ యాలాద్రి , పంచాయతీ కార్యదర్శి శశికాంత్



గౌడ్, కనకరాజు, రాహుల్ రెడ్డి, బిఎల్వోలు యాదలక్ష్మి, ఆండాలు, రాజమణి, ఆశ వర్కర్ లక్ష్మి , కారోబార్ రమేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# జ్యోతిరావు పూలే వర్ధంతి

### అణగారిన వర్గాల విముక్తి కోసం
### కృషిచేసిన మహనీయులు జ్యోతిరావు
### బీసీ సంఘాల నాయకులు

**నాగార్జునసాగర్ నవంబర్ 28 ప్రజా జ్యోతి**

సామాజిక సమానత్వం,అణగారిన వర్గాల విముక్తి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అని నాగార్జునసాగర్ బీసీ సంఘం నాయకులు మాజీ కౌన్సిలర్ రమేష్ అన్నారు,శుక్రవారం జ్యోతిరావు పూలే గారి 135వ వర్ధంతి వేడుకలు నాగార్జునసాగర్ నందికొండ పట్టణం పైలాన్ కాలనీలో పట్టణ బీసీ సంఘం నాయకులు మాజీ కౌన్సిలర్ రమేష్ జి ఆధ్వర్యంలో నిర్వహించారు ముందుగా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళుల ర్పించారు,పూలే ఆశయాలను ఆచరణాత్మక ఆలోచనలను గుర్తు చేసుకున్నారు.అనంతరం మాట్లాడుతూ అంటరానితనంపై పోరాటం,విద్య ద్వారా సమాజ మార్పుకు పునాది వేసిన గొప్ప మహనీయుడు పూలే,కేవలం సామాజిక సంస్కర్త కాదు,అందరికీ సమాన అవకాశాలు ఉండాలి అనేదే పూలే సిద్ధాంతం అన్నారు,కుల వివక్షను రూపుమాపడానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయం అని అన్నారు,ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ నాయకులు ఆదాసు విక్రమ్,ముడావత్ లక్ష్మణ్ నాయక్, గడ్డమీది రవి,పోలోజు శ్రీనివాసచారి,గోపియా నాయక్,నవీన్,తదితరులు పాల్గొన్నారు.



# క్రీడల్లో గెలుపు ఓటములు సమానంగా తీసుకోవాలి

**క్రీడల్లో ఓటమి చెందిన క్రీడాకారులు సాధన చేసి తిరిగి విజేతలు గా నిలవాలి**

**సీసీ ఆర్ లో జాతీయ స్థాయి క్రీడలు నిర్వహించడం అభినందనీయం**

**జాతీయ స్థాయిలో క్రీడలు నిర్వహించి కోదాడ కు వన్నెతెచ్చిన సిసిఆర్ విద్యా నిలయం యాజమాన్యం అభినందనీయం**

**క్రీడా విజేతలకు బహుమతుల పంపిణీలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి**

**కోదాడ టౌన్,నవంబర్ 27 (ప్రజా జ్యోతి):**

క్రీడల్లో ఓటమి చెందిన క్రీడాకారులు ఓటమికి కుంగి పోకుండా










తిరిగి సాధన చేసి విజేతలు గా నిలవాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని సిసిఆర్ విద్యానిలయంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న 19వ సిఎస్ఏ జాతీయ స్థాయి క్రీడా పోటీల విజేత లకు బహుమతులు అందజేసి మాట్లాడారు. జాతీయ స్థాయి క్రీడలు నిర్వహించి సీసీ ఆర్ విద్యా నిలయం కోదాడ కు జాతీయ స్థాయి లో వన్నె తెచ్చిందని కొనియాడారు. సిసిఆర్ విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో జాతీయస్థాయిలో రాణించడం అభినందనీయమన్నారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని క్రీడా స్ఫూర్తి నీ కలిగి ఉండడమే ప్రదానం అన్నారు. వివిధ రాష్ట్రాల నుండి వందలాది మంది విద్యార్థులు స్పోర్ట్స్ మీట్ లో పాల్గొనడం అభినందనీయం అన్నారు. కాగా తమిళం మాట్లాడి తమిళ నాడు రాష్టం క్రీడాకారులను ఉత్తేజ పరిచారు. క్రీడా కారులకు తన వంతు సహకారం అందిస్తున్నారు. విద్యా సంస్థలు విలువల తో కూడిన విద్యను అందించడం తో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. క్రీడలతో విలువలు, క్రమ శిక్షణ అలవడు తాయన్నారు. కాగా పాఠశాల యాజ మాన్యం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కాగా గత నాలుగు రోజులుగా హెూరీ గా జరిగిన జాతీయ స్థాయి క్రీడలకు తమిళనాడు, కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర లనుండి 29పాఠశాల ల నుండి 1450మంది కబడ్డి,వాలీబాల్, హ్యాండ్ బాల్, త్రో బాల్, బాస్కెట్ బాల్, స్పోర్ట్స్ ఈవెంట్స్ లో ప్రాతినిధ్యం వహించారు. ప్రోవిన్షియల్ సుపీరియర్ ఉడుముల శౌరీలు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అసిస్టెంట్ సుపీరియర్ జనరల్ సిస్టర్ ఆల్ఫోన్సా, సిస్టర్ నక్షత్రం, సిస్టర్ శాంతా మేరీ, సిస్టర్ ఇరుదయం జూలియట్, సిస్టర్ విజయ ఫాదర్ ఫజోసాఫ్ రెడ్డి పాఠశాల హెచ్ఎం సిస్టర్ అన్ జ్యోతి, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఎంఈఓ సలీం షరీఫ్,బాల్ రెడ్డి, సుందరి వెంకటేశ్వర్లు, లామ్ దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.






# నవంబర్ 29 దీక్షా దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.

**జిల్లా అధ్యక్షులు, కంచర్ల రామకృష్ణారెడ్డి**

**మోత్కూర్ నవంబర్ 28 (ప్రజా జ్యోతి)**



యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి నవంబర్ 29 శనివారం ఉదయం 10:30 నిమిషాలకు భువనగిరి పట్టణ కేంద్రంలోని రైతుబజార్ (ప్రిన్స్ కార్నర్) చౌరస్తా వద్ద దీక్ష దివాస్ కార్యక్రమం కలదు.కావున యాదాద్రి భువనగిరి జిల్లాలోని అన్ని గ్రామాల నుండి నాయకులు కార్యకర్తలు, అధిక సంఖ్యలో హాజరు అయ్యేటట్లు ఆయా మండల పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర మరియు జిల్లా నాయకులు, విచ్చేసి ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతున్నాను. అని కంచర్ల రామకృష్ణా రెడ్డి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అన్నారు.

# నవంబర్ 29 దీక్షా దివాస్ విజయవంతం చేయాలని పిలుపు

**- నవంబర్ 29న గుండాల నుంచి గళం వినిపిద్దాం**

**- ప్రజల కోసం పోరాడే బీఆర్ఎస్ దీక్షా దివాస్ లో ఏకమవుదాం**

**గుండాల నవంబర్ 28(ప్రజా జ్యోతి):**

గుండాల మండల బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు పిలుపునిస్తూ మండల అధ్యక్షులు మహమ్మద్ ఖలీల్ మాట్లాడుతూ నవంబర్ 29 శనివారం దీక్షా దివాస్ ను పురస్కరించుకొని భువనగిరి రైతు బజార్ ప్రిన్స్ కార్నర్ చౌరస్తా వద్ద ఉదయం 10 గంటలకు జరగనున్న దీక్షా దివాస్ కార్యక్రమానికి పార్టీ నాయకులు, తాజా %ద% మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, యువజన-విద్యార్థి విభాగాలు, అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరై, దీక్షా దివాస్ ను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాల కోసం, ప్రజల సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ శక్తిగా నిలబడుతుందని, దీక్షా దివాస్ ద్వారా ప్రజాభిప్రాయాన్ని బలపరచడమే లక్ష్యమని తెలిపారు. పార్టీ కుటుంబ సభ్యులంతా చురుకుగా స్పందించి, కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**నాంపల్లి, నవంబర్,28(ప్రజా జ్యోతి)**

:మండలంలోని సుంకిశాలలో వరి ధాన్యము కొనుగోలు కేంద్రాన్ని మండల రైతు ఉత్పత్తిదారుల సంఘం సీఈవో మాధవరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రానికి ధాన్యం నాణ్యతగా తీసుకురావాలని రైతులకు సూచించారు. ధాన్యం మధ్య దళారులకు అమ్మి మోసపోవద్దని తెలిపారు. ప్రభుత్వం కల్పించే గిట్టుబాటు ధర పొందాలి. తేమ శాతము తక్కువ వచ్చిన రైతుల వరి ధాన్యం పరిశీలించి, తూకం వేయించి లారీల ద్వారా మిల్లుకు పంపించారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్, పురుషోత్తం, కిరణ్ బాబు, వెంకటయ్య, రాములు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# దీక్షా దివాస్ కార్యక్రమాన్నీ విజయవంతం చేయాలి

**-కేసీఆర్ సంకల్ప బలానికి, దీక్షాదక్షతకు సాక్ష్యం దీక్షా - దివస్**

**-అరవై ఏండ్ల గాయాలు, వేదనలను తెలంగాణ కన్నీళ్లను తీర్చిన ఉద్యమ నాయకుడు కేసీఆర్**

**దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

**దేవరకొండ, నవంబర్ 28(ప్రజా జ్యోతి )**

ఈ నెల 29న నల్గొండ జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తున్న దీక్షా దివాస్ కార్యక్రమాన్నీ విజయవంతం చేయాలి బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పిలుపు నిచ్చారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.....దీక్షా దివాస్ సందర్భంగా కెసిఆర్ చేసిన ఉద్యమ పోరాటం, గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు గుర్తు చేయనున్నట్లు ఆయన తెలిపారు.తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అన్న తెగువతో నాలుగు కోట్ల మందిని ఏకం చేసి, కాశ్మీర్ నుండి కన్యా కుమారి వరకు అన్ని రాజకీయ వ్యవస్థలను ఒప్పించి మెప్పించి కుల మతాలకు అతీతంగా ఏకం చేసిన దీక్షా దివాస్ ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.కేసీఆర్ గారి సంకల్ప బలానికి, దీక్షాదక్షతకు సాక్ష్యం దీక్షా - దివస్ అని ఆయన అన్నారు.అరవై ఏండ్ల గాయాలు, వేదనలను తెలంగాణ కన్నీళ్లను తీర్చిన ఉద్యమ నాయకుడు కేసీఆర్ అని ఆయన తెలిపారు.గాలి, నీరు, నేల ఉన్నంత కాలం తెలంగాణలో కేసీఆర్ అనే మూడక్షరాలు పదిలం అని ఆయన అన్నారు..



# సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించాలి .. డిసిసి ఉపాధ్యక్షుడు బాలకృష్ణ

**సంస్థాన్ నారాయణపురం,**

నవంబర్ 28, (ప్రజాజ్యోతి) : సర్పంచ్ ల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శుక్రవారం గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సర్పంచు వార్డు సభ్యులను గెలిపించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు రవాణా, ఉచిత విద్యుత్, సన్న బియ్యం, రుణమాఫీ లాంటి పథకా లను ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జెక్కిడి చంద్రా రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిలు గుత్తా ప్రేమ్చందర్ రెడ్డి, ఏపూరి సతీష్, సీనియర్ నాయకుడు ఎండి అక్బర్ అలీ, నాయకులు నయీమ్ షరీఫ్, ఉప్పల లింగస్వామి, రాచకొండ రమేష్ , కొండ్రెడ్డి నరసింహ, ఎండి రహీం షరీఫ్, ఉప్పల కృష్ణ, చిలువేరు శంకర్, ఉప్పల నాగరాజు, చిలువేరు కృష్ణ, ఉప్పరగోనీ యాదయ్య, బలరాం, ముస్తఫా, చిలుకూరి శ్రీనివాస్ లు ు పాల్గొన్నారు.



# బిసి గురుకులంలో జ్యోతిబాపూలే కు ఘన నివాళి

**నాగార్జునసాగర్ నవంబర్ 28 ప్రజా జ్యోతి**

బీసీ గురుకులంలో జ్యోతిబాపూలే వర్ధంతి పురస్కరించుకొని గురుకుల ప్రిన్సిపాల్ రవికుమార్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు జ్ఞాన జ్యోతిని అందించి చదువుల ప్రాముఖ్యతను తెలియజేసిన ఆధ్యుడు జ్యోతిబాపూలే అని కొనియాడారు.అలాగే విద్యార్థులు కూడా మంచి చదువు చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకొని గొప్ప పేరును సంపాదించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏటీఎసంతోష్,అ ధ్యాపకులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# స్థానిక ఎలక్షన్లో కాంగ్రెస్ ఓడితేనే, ప్రభుత్వ పథకాలు అందరికీ అందుతాయి..

**డిసెంబర్ 29 న సూర్యాపేటలో జరగనున్న దీక్ష దివాస్ ను విజయవంతం చేయాలి.. ఒంటెద్దు నరసింహారెడ్డి**

**పాలకవీడు, నవంబర్ 28(ప్రజా జ్యోతి):**

పాలకవీడు మండలం లోనీ గుడుగుంట్లపాలెం గ్రామం లో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమీక్షా సమావేశం. ముఖ్య అతిథిగా హాజరు అయినా నియోజకవర్గం సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి, పాలకవీడు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కిష్టిపాటి అంజిరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూస్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడిస్తేనే ప్రజలకి అన్ని పథకాలు అందుతాయి..వడ్లకి బోనస్ కావాలన్నా,, ఆరు గ్యారెంటీలు అమలు కావాలన్నా,, కాంగ్రెస్ పార్టీని ఓడిస్తేనే అన్ని పథకాలు అమలు అవుతాయని,, వంద రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తామని ప్రజలని మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత కనీసం ఒక్క పథకాన్ని కూడా సరైన పద్ధతిలో అమలు చేయకుండా ప్రజలని తీవ్ర స్థాయిలో ఇబ్బంది పెడుతుందని అన్నారు.. కెసిఆర్ చచ్చుడు తెలంగాణ ఒచ్చుడో అని రాష్ట్రం కోసం పోరాటం చేసిన ఏకైక మహనీయుడు మాజీ సీఎం కేసీఆర్ అని అన్నారు.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రాన్ని ఏలుతున్న వ్యక్తి తెలంగాణ రాష్ట్రానికి పూర్తి వ్యతిరేకి అని ఆరోపించారు.. నాడు జై తెలంగాణ అనని వ్యక్తి నేడు సీఎంగా ఉన్నాడని.. తెలంగాణ నీటి వాటాన్ని అడ్డుకున్న వ్యక్తి ప్రస్తుతం రేవంత్ రెడ్డికి అడ్వైజర్ గా ఉన్నారని అన్నారు.అధికార మదంతో అక్రమ కేసులు పెట్టిస్తూ అమాయకులని ఇబ్బంది పెడుతున్న కాంగ్రెస్ పార్టీకి గ్రామస్థాయిలో కర్రు కాల్చి వాత పెట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఓటు అడిగేటప్పుడు, యూరియా కొరతని గుర్తుచేయాలని అన్నారు. పోయినసారి వడ్ల కొనుగోలు బోనస్ ని గుర్తు చేయాలని అన్నారు..ఏది ఏమైనా కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో పూర్తిస్థాయిలో వ్యతిరేకత ఎదురవుతుందని అన్నారు..ఈ కార్యక్రమం లో మండల అధికార ప్రతినిధి పసుపులేటి సైదులు, ఉపాధ్యక్షులు తాటికొండ వెంకట్ రెడ్డి,ఉపాధ్యక్షులు మంద నాగయ్య, ఎస్ టీ సెల్ అధ్యక్షులు బండవత్ రామారావు, మహిళా అధ్యక్షురాలు ఉబ్బపల్లి మమత, షోషల్ మీడియా అధ్యక్షులు షేక్ మహబూబ్ అలీ, మాజీ మార్కెట్ డైరక్టర్ రామావత్ అశోక్,మరియు మండల నాయకులు. దైద సైదులు, బోగాలా వెంకట్ రెడ్డి, షేక్ నాగుల్ మీరా, లక్ష్మి నారాయణ, మునగల సైదిరెడ్డి, రూపావత్ రమేష్,సత్యనారాయణ రెడ్డి, కృష్ణ రెడ్డి, మరియు తదితరులు పాల్గొనటం జరిగినది,



# యాదగిరిగుట్ట కొండ మీద కట్టు దిట్టం





యాదగిరిగుట్ట నవంబర్28(ప్రజా జ్యోతి)

కార్యనిర్వహణాధికారి దేవస్థానం పరిధిలో భక్తుల సౌకర్యం మరియు ఆలయ భద్రతకు సంబంధించిన వివిధ విభాగాలను పరిశీలించారు. మొదటగా, కొండపైన గల పోలీస్ కంట్రోల్ రూమ్ ను సందర్శించి, అక్కడ అమర్చిన సెక్యూరిటీ వ్యవస్థ, సీసీ కెమెరాల మానిటరింగ్ సిస్టమ్ మరియు వాటి పనితీరును పర్యవేక్షించారు. భక్తుల రద్దీ సమయం లో భద్రతా చర్యలు మరింతగా బలోపేతం చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు. అదేవిధంగా, ఆలయ ప్రాంగణంలో ప్రసాద తయారీ కేంద్రం, ప్రసాద అమ్మకాల కౌంటర్లు మరియు భక్తులకు ఉచితంగా అందజేసే ప్రసాద పంపిణీ వ్యవస్థను సమీక్షించి, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సమర్థవంతంగా నిర్వహించాలనీ ఆదేశించారు. తదుపరి, కొండపై గల వైద్యశాలను సందర్శించి పరిశీలించారు. ఎల్లప్పుడూ అంబులెన్స్ సిద్ధంగా ఉండేలా, అలాగే వైద్యులు, నర్సింగ్ సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనంగా, అత్యవసర పరిస్థితులలో వెంటనే సేవలు అందించేందుకు మరిన్ని వైద్య సదుపాయాలను బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశాలు జారీ చేశారు.

# ఉన్నత చదువు చదివితే విద్యార్థులు అన్ని రంగాలలో రాణిస్తారు

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కేజీబీవీ బాలికల పాఠశాల మరియు జూనియర్ కళాశాల ను ఆకస్మిఖంగా తనికి చేసిన జిల్లా కలెక్టర్

నల్గొండ నవంబర్ 28(ప్రజా జ్యోతి ప్రతినిధి):

సమయానికి విలువనిచ్చి చదివితే అన్ని రంగాల్లో రాణిస్తారని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి విద్యార్థినిలతో అన్నారు. ఉపాధ్యాయురాలు వలే జిల్లా కలెక్టర్ విద్యార్థినిలకు గణితం బోధించి మినీ క్లాక్ గురించి ప్రశ్నలు అడిగి జవాబులు చెప్పిన వారికి చాక్లెట్స్ పంపిణీ చేశారు. శుక్రవారం ఆమె మర్రిగూడ మండల కేంద్రంలోని కేజీబీవీ బాలికల పాఠశాల మరియు జూనియర్ కళాశాల ను ఆకస్మిఖంగా తనికి చేశారు. పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారని ....? ప్రిన్సిపాల్ ను అడిగారు. విద్యార్థినిలతో మాట్లాడుతూ బాగా చదువుతున్నారా....? రోజు పాఠశాలకు వస్తున్నారా....? మీ పాఠశాలలో వసతులు ఎలా ఉన్నాయి....? అని అడిగారు. కెజిబివి పాఠశాల శుభ్రంగా, చాలా బాగుందని కలెక్టర్ మెచ్చుకున్నారు. పాఠశాల మొత్తం తిరిగి వసతులు ఎలా ఉన్నాయని....? గదులు చాలా బాగున్నాయని అన్నారు. పాఠశాలకు హాజరు కాని విద్యార్థుల సంఖ్యను పాఠశాల బోర్డు మీద చూసి తహసీల్దార్ తో విద్యార్థులు ఎందుకు రాలేదో తెలుసుకొని పాఠశాలకు వచ్చే విధంగా చూడాలని ఆదేశించారు. విద్యార్థులకు ఆమె గణిత శాస్త్రం బోధిస్తూ దివ్య, ప్రణతి, కీర్తన అనే ముగ్గురు విద్యార్థులతో బోర్డుపై మినీ క్లాక్ డ్రాయింగ్ వేయించి విద్యార్థులనిలను ప్రశ్నలు అడిగారు. జవాబు చెప్పిన విద్యార్థులకు చాక్లెట్లు పంపిణీ చేశారు. విద్యార్థులు బాగా చదువుకొని సమయానికి విలువ ఎక్కువ ఇచ్చి చదువుకుంటే అన్ని రంగాలులో అభివృద్ధిలోకి వస్తారన్నారు. ప్రతి విద్యార్థి బాగా చదివి ప్రయోజకులు కావాలని చెప్పారు. చండూరు ఆర్డీవో శ్రీదేవి, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంఈఓ బి శ్రీనివాస్, రవికుమార్. ఎస్ఓ జ్యోతి ఉన్నారు.



# రెండవ రోజు 39 సర్పంచ్ నామినేషన్లు

నాంపల్లి, నవంబర్,28(ప్రజా జ్యోతి):

మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి శుక్రవారం 39 మంది సర్పంచ్ అభ్యర్థులు ,65 మంది వార్డు సభ్యులు నామినేషన్ దాఖలు చేసినట్లు నాంపల్లి ఎంపీడీవో రామకృష్ణ శర్మ పేర్కొన్నారు. మండలంలో 32 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. నామినేషన్ల స్వీకరణకు శనివారం, నేడు మాత్రమే సమయం ఉందని ఎంపీడీవో తెలిపారు. మొత్తం 66మంది సర్పంచ్లు, 81మంది వార్డు సభ్యులు నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు.

# శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి సన్నిధి లో అమ్మవారికి ఊంజల్ సేవ ....



యాదగిరిగుట్ట నవంబర్28(ప్రజా జ్యోతి)

శ్రీ స్వామి వారి ఆలయంలో శుక్రవారం ఆండాళ్ అమ్మ వారికి ఊంజలి సేవోత్సవం పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం ఆలయ అర్చకులు నిర్వహించారు. సాయంత్రం వేళ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ఊరేగించారు. అమ్మవారికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అమ్మవారిని ప్రధాన ఆలయం నందు అద్దాల మండపంలో అధిష్టింపజేసి ఊంజల్ సేవోత్సవం నిర్వహించారు....

# బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లోకి చేరిన గుర్రాల లక్ష్మరెడ్డి

యాదగిరిగుట్ట నవంబర్28(ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండల కేంద్రం నుండి బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు జరిగాయి. యాదగిరిగుట్టలో శుక్రవారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే,,డీసీసీ అధ్యక్షుడు బీర్ల అయిలయ్య



సమక్షంలో బొమ్మలరామారం మండల కేంద్రానికి చెందిన గుర్రాల లక్ష్మ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు..ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య కాంగ్రెస్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. అలాగే మంతపురి నుండి 50 మంది బి ఆర్ ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏం ఎల్ ఏ బిర్లా ఆయిలయ్య వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపు లక్ష్యంగా పనిచేయాలి

**మాజీ సర్పంచ్ డా.ముత్తినేని కోటేశ్వరరావు**



**అనంతగిరి ,నవంబర్ 28 (ప్రజాజ్యోతి):**

కోదాడ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాతలు గౌరవ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారంతో వచ్చే నెల14 తేదీ లో జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా ప్రణాళికను అమలు చేయాలని మాజీ సర్పంచ్ డా.ముత్తినేని కోటేశ్వరరావు సూచించారు.మండలంలోని అమీనాబాద్ గ్రామంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సాదే కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ శ్రేణులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్, వార్డు అభ్యర్థుల కొరకు ఆశావాహుల పేర్లను నమోదు చేశారు.అనంతరం ముత్తినేని కోటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి కార్యకర్త ఓటరుని నేరుగా కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలి అన్నారు.బూత్ స్థాయిలో సమన్వయం బలపడితేనే పోలింగ్ రోజు పనితీరు సజావుగా సాగుతుందని స్పష్టం చేశారు. గ్రామ సమస్యలను గుర్తించి కార్యాచరణ ప్రణాళికలో చేర్చాలని,ప్రజల్లో నమ్మకం పెంపొందించేలా పనిచేయాలని సూచించారు.పార్టీ అంతర్గత ఐక్యతే విజయం దక్కించే కీలక అంశమని అన్నారు.సమావేశంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో పారదర్శకత, నిష్పక్షపాతతే ప్రధాన లక్ష్యం

## - యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**భూదాన్ పోచంపల్లి, నవంబర్ 28 (ప్రజాజ్యోతి)**

సర్పంచ్ ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడమే ప్రధాన లక్ష్యమని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్



హనుమంతరావు అన్నారు. భూదాన్ పోచంపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎన్నికల విధుల్లో ప్రిసైడింగ్, ఓపిఓ అధికారుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేసే ఉపాధ్యాయులను ఈ విధులకు నియమిస్తున్నట్టు చెప్పారు. ఇప్పటివరకు ఉపాధ్యాయులు ఎన్నో ఎన్నికల బాధ్యతలను విజయవంతంగా నిర్వహించినట్టు గుర్తుచేశారు. పోలింగ్ బాక్స్ ఓపెన్ చేయడం, సీల్ వేయడం తదితర ప్రక్రియలను పూర్తిగా ప్రాక్టీస్ చేయాలని సూచించారు. పోలింగ్ సామగ్రిని పంపిణీ కేంద్రంలో పలు సార్లు తనిఖీ చేయాలని అధికారులు చెప్పినట్టు తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న తర్వాత సిబ్బంది అక్కడి నుంచే కదలకుండా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. ఓటర్లు సర్పంచ్, వార్డు సభ్యులకు రెండు ఓట్లు వేయాల్సి ఉండటంతో ఓటింగ్ సక్రమంగా జరిగేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియ సమయానుసారం సాగేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని చెప్పారు. మధ్యాహ్నం రెండు గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభమవుతుందని, ఈ సమయంలో మరింత జాగ్రత్త అవసరమని కలెక్టర్ స్పష్టం చేశారు. మొత్తం ఎన్నికల ప్రక్రియ వెబ్‌కాస్టింగ్ పరిధిలో ఉంటుందని తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో ప్రిసైడింగ్ అధికారులు, ఓపిఓలు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీ నామినేషన్ల కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పి

**నామినేషన్ కేంద్రాలలో వద్ద పటిష్ట బందోబస్తు**

**ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చూసుకోవాలి**

**జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్**

నల్గొండ నవంబర్ 28 (ప్రజా జ్యోతి)
మొదటి విడత సర్పంచ్ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా కనగల్ మండలంలోని చర్ల గౌరారం గ్రామంలోని సర్పంచి ఎన్నికల అభ్యర్థుల నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి నామినేషన్ నామినేషన్ల ప్రక్రియను అక్కడ అధికారులతో అడిగి తెలుసుకుని నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఉన్న పోలీసు సిబ్బందికి ఎన్నికల నిబంధనల ప్రకారం 100 మీటర్ల పరిధి నిబంధనలను అమలు చేయాలని నామినేషన్ కేంద్రాల్లోకి అనుమతి లేకుండా వ్యక్తులను పంపవద్దని, నామినేషన్ కేంద్ర అధికారి నిర్ణయాలను అమలు చేయాలని సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి, చండూర్ సీఐ ఆదిరెడ్డి, కనగల్ ఎస్సై రాజిరెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# మొదటి విడత ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ నవంబర్ 28 (ప్రజా జ్యోతి ప్రతినిధి): గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా మొదటి విడత ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం ఆమె మర్రిగూడ మండలం, సరంపేట, శివన్న గూడెం, వట్టిపల్లి గ్రామాలలో పర్యటించి నామినేషన్ స్వీకరణ కేంద్రాలను తనిఖీ చేశారు. నామినేషన్ దాఖలు ప్రక్రియ, సిబ్బంది హాజరు, అభ్యర్థులకు కల్పిస్తున్న సేవలు, భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. ప్రతి కేంద్రంలో క్రమశిక్షణ, నిబంధనలు కచ్చితంగా పాటించాలని, రిజర్వేషన్లను కల్పించిన వారికి కుల ధ్రువీకరణ





పత్రాల పరిశీలన, మహిళా అభ్యర్థుల కోసం ప్రత్యేక సహాయ డెస్క్ఏర్పాటు, అభ్యర్థులు కరెంట్ బ్యాంకు ఖాతా సమర్పించాల్సి ఉంటుందని, అభ్యర్థులు సమర్పించే నగదును ఎలా స్వీకరిస్తున్నారని.... ? అలాగే వారికి రసీదు ఇస్తున్నారా....? అని అడిగారు. డిజిటల్ గోడ గడియారం అమర్చుకోవాలని చెప్పారు. చెక్ లిస్టులను నామినేషన్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. వచ్చిన నామినేషన్లను టీ పోల్ యాప్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. తాగునీటి సౌకర్యం, వికలాంగుల కోసం ర్యాంపులు, వీల్ చైర్లు ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి అభ్యర్థి గౌరవంగా ఇబ్బందిలేకుండానామినేషన్ దాఖలు చేయగల వాతావరణ కల్పించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. చండూర్ ఆర్డీవో శ్రీదేవి, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో మున్నయ్య, తదితరులు ఉన్నారు.

# నూతన ఉత్పత్తుల తయారీపై దృష్టి సారించి ఆర్థికంగా ముందుకు ఎదగాలి

## మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు పొదుపు, ఆర్థిక అంశాలతో పాటు, సామాజిక అంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ నవంబర్ 28 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**





మహిళా సంఘాల సభ్యులు నూతన ఉత్పత్తుల తయారీపై దృష్టి సారించి ఆర్థికంగా మరింత ముందుకు ఎదగాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం నల్గొండ జిల్లా నుండి సికింద్రాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో నిర్వహిస్తున్న "భారతీయ కళా మహోత్సవ్" కు జిల్లా నుండి వెళుతున్న స్వయం సహాయక మహిళా సంఘాల అధ్యక్ష, కార్యదర్శుల ప్రత్యేక బస్సు కు ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జండా ఊపి ప్రారంభించారు. కళా మహోత్సవ్ లో దేశంలోని వివిధ ప్రాంతాలలో తయారు చేసిన పలు రకాల ఉత్పత్తులను ప్రదర్శించడం జరుగుతుందని, అలాంటి స్టాల్స్ ను మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు సందర్శించడం వల్ల విభిన్న ఉత్పత్తుల తయారీపై అవగాహన కలుగుతుందని అన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు పొదుపు, ఆర్థిక అంశాలతో పాటు, సామాజిక అంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, అలాగే వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సంస్కృతి, సంప్రదాయాలు, వారి కట్టుబాట్లు, ఆచార, వ్యవహారాలు తెలుసుకునేందుకు ఇది ఒక మంచి అవకాశం అని అన్నారు. జిల్లాలోని మహిళా స్వయం సహాయక సంఘాలు నూతన ఆలోచనలతో కొత్త ఉత్పత్తులను తయారు చేయడం పై దృష్టి సారించాలని తద్వారా మరింత ఆర్థికంగా ఎదిగే ఆకాశం ఉందని అన్నారు. డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, డిపిఎంలు, ఏపీఎంలు, తదితరులు ఉన్నారు.

# ఘనంగా జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు

### భవిష్యత్ అంతా సైన్స్ దే

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 28(ప్రజాజ్యోతి):**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు జెవివి జిల్లా అధ్యక్షులు గోళ్లమూడి రమేష్ బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర పూర్వ అధ్యక్షులు డాక్టర్ అందే సత్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేపటి భవిష్యత్ అంతా సైన్స్ దే అని అన్నారు. ఈనాటి విద్యార్థులు సైన్స్ పట్ల శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని అన్నారు. శాస్త్రీయ విజ్ఞానాన్ని వారి నిత్యజీవితంలో ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. క్రమశిక్షణగా మెలిగి ఉన్నతమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ లో గెలుపొందిన నాలుగు విభాగాల విద్యార్థులకు మెమోంటోలతో




పాటు పుస్తక బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. విద్యాశాఖ సెక్టోరియల్ అధికారులు శ్రవణ్ కుమార్,రాంబాబు,సూర్యనారాయణలు అతిథులుగా విచ్చేసి విద్యార్థులలో శాస్త్రీయ స్ఫూర్తిని నింపారు. ఈ కార్యక్రమంలో



సోషల్ వెల్ఫేర్ పాఠశాల ప్రిన్సిపల్ జీవి. విద్యాసాగర్,జనవిజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు డాక్టర్ విజయ మోహన్,రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్ జాఫర్,జిల్లా ప్రధాన కార్యదర్శి కలకుంట్ల సైదులు,గౌరవాధ్యక్షులు డిఎన్.స్వామి, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ యాదయ్య, జెవివి జిల్లా ఉపాధ్యక్షులు రామచంద్ర య్య,దయానంద్,జెవివి నాయకులు సురేష్,క్రాంతి కుమార్,వె ాడల్ స్కూల్ ప్రిన్సిపల్ సురేష్,చంద్రబాబు,సైదయ్య గౌడ్,రమణా ొడ్డి,జెవివి నాయకులు,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ బలపరిచిన నేరడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి కాసోజు శంకరా చారి నామినేషన్ సమర్పణ

**నల్గొండ నవంబర్ 28 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**





భారతీయ జనతా పార్టీ బలపరిచిన నేరడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి కాసోజు శంకరా చారి శుక్రవారం నామినేషన్ పత్రాలు సమర్పించారు. పెద్ద ఎత్తున బీజేపీ నాయకులు, పార్టీ శ్రేణులు తరలిరాగా రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం ఎన్నికల అధికారి బండ మధుసూదన్ రెడ్డికి నామినేషన్ పత్రాలు అందించారు. అంతకు ముందు కాషాయజెండా రెపరెపలు, జైశ్రీరామ్, భారత్ మాతాకీ జై నినాదాల మధ్య భారీ జనసమూహంతో భారీ ర్యాలీ నిర్వహించారు. శాంభవీ మాత, శివాలయం, కాటమయ్య, రామాలయం చేరుకుని ఆ దేవాదిదేవతల ఆశీస్సులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గంజి గోవర్ధన్, చెరుపల్లి వేణు, మిర్యాల గోపాలకృష్ణ, కంభంపాటి వెంకన్న, డాక్టర్ చెరుపల్లి శ్రీనివాసులు, గ్రామశాఖ అధ్యక్షుడు వరికుప్పల నరసింహ, ఉపాధ్యక్షులు ఐతరాజు రమేశ్, వీరమళ్ల శ్రీనివాస్, ఆవుల శ్రీనివాస్, ప్రిన్స్ రమేశ్, శ్రీరామోజు నరేశ్, వంశీ, మల్లేశ్, మిర్యాల వేణు, కర్నాటి వెంకటేశ్, సందీప్ రెడ్డి, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. తమ అభ్యర్థి విజయం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు.

## పీడీఎస్ యు జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 28(ప్రజాజ్యోతి):సూర్యాపేట రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు అన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు అందించాల్సిన స్కాలర్షిప్,ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో జరిగిన పిడిఎస్ యు 23వ మహాసభలో సంఘ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులు అందించాల్సిన ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం మూలంగా విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే విద్యార్థులకు రావలసినటువంటి పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్ షిప్స్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా నూతన అధ్యక్షులుగా పుల్లూరి సింహాద్రి, కార్యదర్శిగా పిడమర్తి భరత్,ఉపాధ్యక్షులు పులి రాఖి,సహాయ కార్యదర్శి బోర లెనిన్,కోశాధికారి భార్గవ్,సభ్యులుగా ప్రవీణ్,గోపి, వీరబాబు,విష్ణు, సాయిచరణ్, సిద్ధార్థ, మణి, ధనుష్,చరణ్ ను ఎన్నుకున్నారు.




## రైతులు అప్రమత్తంగా ఉండాలి

అనంతగిరి, నవంబర్ 28 (ప్రజాజ్యోతి):
సీనియర్ ఇనస్పెక్టర్ మరియు మండల మానిటరింగ్ అధికారి డి చంద్రకళ రైతులు అందరు అప్రమత్తంగా ఉండాలని మానిటరింగ్ అధికారి డి చంద్రకళ అన్నారు శుక్రవారం అనంతగిరి మండలంలోని వాయిలసింగవరం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి అనంతరం రైతులతో మాట్లాడుతూ వాతావరణంలో మార్పులు వచ్చినందువలన రైతులు అందరూ అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు మరియు కాంటా వేసిన ధాన్యాన్ని వెంటనే సంబంధింత మిల్లులకు తరలించాలని ఆమె అన్నారు రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుక వచ్చి మద్దతు ధరతో పాటు క్వింటాకు 500 రూపాయల బోనస్ పొందాలని ఆమె సూచించారు ఇట్టి కార్యక్రమంలో ఆమెతో పాటు పిఏసిఎస్ సెంటర్ ఇన్ చార్జి మోతుకూరి రాజారావు రైతులు కొల్లు సుబ్బారావు, శ్రీనివాసరావు, నరేష్, బుర్రా సైదులు పాల్గొన్నారు



# రజక వృత్తిదారులకు సామాజిక భద్రత కల్పించాలి

### -రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య

**హుజూర్ నగర్, నవంబర్ 28 (ప్రజా జ్యోతి):** రజక వృత్తిదారులకు సామాజిక భద్రత కల్పించాలని రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని సుందరయ్య నగర్ లోని ప్రజా సంఘాల కార్యాలయంలో జిల్లా రజక వృత్తిదారుల సంఘం జనరల్ బాడీ సమావేశం కోరుట్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య పాల్గొని మాట్లాడారు స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు గడచిన కూడా రజక వృత్తిదారులు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తీవ్ర వెనుక బాటు ఎదుర్కొంటురని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ ఎన్నికలలో అత్యంత వెనుకబడిన సేవా వృత్తిదారులకు ప్రతి గ్రామపంచాయతీలో సర్పంచ్, వార్డ్ మెంబర్ గా అన్ని పార్టీలు స్థానాలను కేటాయించాలని ఆయన కోరారు. 42 శాతం బిసి రిజర్వేషన్ల బిల్లుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే తమ ఆమోదాన్ని తెలిపి చిత్తశుద్ధిని ప్రదర్శించపజేయాలని, రిజర్వేషన్లకు అడ్డుగా బిజెపి ఉండకూడదన్నారు. స్థానిక సంస్థల బీసీ రిజర్వేషన్లు వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. నేటికీ గ్రామీణ ప్రాంతాలలో రజకుల పైన కుల వివక్షత దాడులు, దౌర్జన్యాలు సాగుతున్నాయని వాటి నుండి రక్షణకై ప్రత్యేక చట్టం చేయాలని తెలిపారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో వృత్తిదారులకు 10 లక్షల వరకు రుణాలు ఇచ్చి ఆదుకుంటామని ప్రభుత్వ హామీ ఇచ్చిందని మోదరన్ దోబిగాట్లు 102 జీ.వో వృత్తి కాంట్రాక్టును రజక వృత్తిదారులకే ఇచ్చే విధంగా వచ్చిన జీవో ని అమలు చేయాలని కోరారు. రజక ఫెడరేషన్ కు పాలకవర్గాని నియమించి ఉచిత విద్యుత్ పథకం నిధులు కేటాయించి వృత్తిదారుల సంక్షేమాన్ని కాపాడాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో వృత్తి సంఘాల జిల్లా సీనియర్ నాయకులు నాగార పాండు పాల్గొని మాట్లాడుతూ



అసంఘటిత, సంఘటిత కార్మికుల లాగా రజక వృత్తిదారులు కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలని కనీస వేతన చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మత్స్య కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శీలం శ్రీనివాస్, పల్లె వెంకటరెడ్డి, రైతు సంఘం జిల్లా నాయకులు, పోసన బోయిన హుస్సేన్, దుగ్గి బ్రహ్మం, ఇందిరాల మురళి, గోపి, నరసింహ, అంజి, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కన్వీనింగ్ కమిటీ

జిల్లా కన్వీనర్ గా కోరుట్ల శ్రీనివాస్,

కో -కన్వీనర్లుగా ఇందిరాల నరసయ్య, రాచకొండ హుస్సేన్, వడ్డన్నపు శీను, ముసుకు వీరస్వామి, అల్వాల ఉపేందర్ ఎన్నికయ్యారు.

# కాంగ్రెస్ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలి : వరకాంతం జంగారెడ్డి

### గ్రామాల్లో ప్రచారం బలోపేతం చేసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపు

చౌటుప్పల్, నవంబర్ 28 ( ప్రజా జ్యోతి ) : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ప్రాధాన్యతను ప్రజలకు స్పష్టంగా వివరించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వరకాంతం జంగారెడ్డి సూచించారు. శుక్రవారం చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జంగారెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు



కోసం గ్రామ స్థాయిలో ప్రచారాన్ని వేగవంతం చేయాలన్నారు. పేదలు, మహిళలు, రైతులు సహా అన్ని వర్గాలకు అందుతున్న పథకాల ప్రయోజనాలను గడపగడపకు తిరుగుతూ ప్రజలకు తెలియజేయాలని నాయకులు సూచించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ వార్డు మెంబర్ అభ్యర్థుల విజయానికి ప్రతి కార్యకర్త సమిష్టిగా పనిచేయాలని జంగారెడ్డి పిలుపునిచ్చారు. వారి అభిప్రాయాలు తెలుసుకుంటూ పార్టీ బలం పెంచాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీ కొని వ్యక్తి మృతి

గరిడేపల్లి,నవంబర్ 28 (ప్రజాజ్యోతి): గుర్తు తెలియని వాహనం ఢీ కొని వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం రాత్రి సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని పొనుగోడు గ్రామ శివారులో జరిగింది. స్థానిక ఏఎస్ఐ ఓ.జగన్నాథం తెలిపిన వివరాల ప్రకారం పెన్ పహాడ్ మండల పరిధిలోని దూపహాడ్ గ్రామానికి చెందిన పిన్నాని అనిల్ (33)తన గ్రామంలో



కిరాణం షాప్ నడుపుకుంటు జీవిస్తున్నాడు. గురువారం రాత్రి మృతుడు అనిల్ తన సొంత పని నిమిత్తమై గరిడేపల్లి గ్రామానికి తన యొక్క ద్విచక్ర వాహనంపై వచ్చి తిరిగి ఇంటికి వెళ్లే క్రమంలో మార్గమధ్యలో పొనుగోడు గ్రామ శివారులోని హెచ్ పి పెట్రోల్ బంక్ దాటగానే అదే సమయంలో గరిడేపల్లి నుండి సూర్యాపేట వైపు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం టక్కర్ ఇవ్వగా మృతుడు తలకు, చేతులకు,కాళ్ళకు బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే మరణించాడు. మృతుని తండ్రి కృష్ణయ్య పిర్యాధు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ ఐ జగన్నాథం తెలిపారు. మృతునికి సంవత్సరం క్రితం వివాహం కాగా 8నెలల పాప కలదు.

# భగవద్గీత ప్రతిభా పరీక్ష పోటీలు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 28 (ప్రజాజ్యోతి):** భగవద్గీత జయంతిని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కేంద్రంలో దేవాలయాలు,ధార్మిక సంస్థల ఐక్యవేదిక ఆధ్వర్యంలో





విద్యార్థులకు భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు,భగవద్గీత ప్రతిభా పరీక్ష పోటీలను నిర్వహించారు. భగవద్గీత మందిరంలో ఒకటి నుండి 5వ తరగతి విద్యార్థులకు నిర్దేశించిన పది భగవద్గీత శ్లోకాల కంఠస్థ పోటీలు నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో ఆరు నుండి పదవ తరగతి విద్యార్థులకు ఒకటి నుండి ఆరవ అధ్యాయాలపై ప్రతిభా పరీక్ష పోటీలు నిర్వహించారు. వందలాదిమంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొని తమ ప్రతిభను చాటారు. విజేతలకు బహుమతులతో పాటు పాల్గొన్న విద్యార్థులకు జ్ఞాపిక, ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ విద్యార్థుల్లో నైతిక,ఆధ్యాత్మిక,మానవత విలువలు పెంపొందించే లక్ష్యంతో ఈ పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ ఎన్వీహెచ్. వేణుగోపాలా చార్యులు,కో కన్వీనర్లు నాగవెల్లి ప్రభాకర్,పర్వతం శ్రీధర్ కుమార్,దశరథ,మొరిశెట్టి రామ్మూర్తి, గుండా రమేష్, కందగట్ల రామకృష్ణ,దంతాల నాగరాజు,గుండా శ్రీనివాస్ ,కృష్ణయ్య, ప్రశాంతి, నీరజ, ప్రమీల, వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వికాస తరంగిణి సేవలు మారుమూల గ్రామాలకు చేరాలి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 28 (ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీవేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో వికాస తరంగిణి సర్వసభ్య సమావేశం,శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ భవానీ ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ వికాస తరంగిణి సేవలు విస్తృత పరచాలని అన్నారు. గ్రామ గ్రామాలకు చేరాలని,మారుమూల ప్రాంతాలలో ఉండే సామాన్యులకు సైతం సేవలు అందించాలని చెప్పారు. చిన్నచిన్న గ్రామాలలో ఉండే మందిరాలను సందర్శించాలని, అక్కడ పూజలు చేసుకునే సామాన్య భక్తులకు సైతం తోడ్పాటు అందించాలని అన్నారు. ఇది ఆచార్య సేవగా భగవత్ భాగవత సేవ కార్యక్రమ రూపంలో ఆయా గ్రామాలలో ఉండే మందిర నిర్వాహకులను, భజన బృందాలు, కోలాట బృందాలను కలిసి వారి వివరాలు సేకరించి మన వికాస తరంగిణి కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. సుమారు 150 గ్రామాలలో 150 బృందాలను కలవాలని కార్యక్రమం రూపొందించాలని కార్యకర్తలకు సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్చార్జి జ్యోతి రెడ్డి, వికాస తరంగిణి జిల్లా బాధ్యులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు,సూర్యాపేట శాఖ బాధ్యులు బజ్జూరి కృష్ణయ్య, వికాస తరంగిణి కార్యకర్తలు, నల్లగొండ వికాస తరంగిణి బాధ్యులు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న నాగార్జునసాగర్ పట్టణ పోలీసులు

**హెూంగార్డ్ కిషన్ కుటుంబానికి ఆర్థిక సహాయం**

**ఆర్థిక సహాయాన్ని సీఐ శ్రీను నాయక్ చేతుల మీదుగా అందజేత**



**నాగార్జునసాగర్ నవంబర్ 28 ప్రజా జ్యోతి**

నాగార్జునసాగర్ పట్టణ పోలీసులు తమ గొప్ప మనసు చాటుకున్నారు,ఎప్పుడూ ప్రజల భద్రత కోసం పాటుపడే పోలీసులు హెూంగార్డ్ కిషన్ నాయక్ కుటుంబానికి భరోసా ఇస్తూ నిజమైన మానవతను ప్రదర్శించారు,నాగార్జునసాగర్ పట్టణ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తు హెూంగార్డు కిషన్ నాయక్ గతంలో మరణించిన విషయం తెలిసిందే,శుక్రవారం పట్టణ పోలీసుల విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అందరూ కలిసి 91,500, రూపాయల ఆర్థిక సహాయాన్ని కిషన్ నాయక్ కుటుంబ సభ్యులకు సర్కిల్ సీఐ,శ్రీను నాయక్,ఎస్ఐ ముత్తయ్య సమక్షంలో కిషన్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసి సాటి ఉద్యోగిపై మానవత్వం చాటుకున్నారు,ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ,పోలీస్ డిపార్ట్మెంట్ ఒక కుటుంబంలా ఉంటుందని,కష్టకాలంలో ప్రతి ఒక్కరికీ అండగా నిలవడం తమ బాధ్యత అని పేర్కొన్నారు.విధి నిర్వహణలో కిషన్ నాయక్ అందించిన సేవలను ఆయన గుర్తు చేసుకున్నారు,సహెూద్యోగి పట్ల పోలీస్ సిబ్బంది చూపిన అభిమానం ఆదర్శనీయంగా పట్టణంలో నిలిచింది ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మఠంపల్లి మండలం గ్రామపంచాయతీ అధికారుల యూనియన్ ఎన్నిక

మఠంపల్లి నవంబర్ 28 (ప్రజాజ్యోతి)

మఠంపల్లి మండల తహసిల్దార్ కార్యాలయంలో రాష్ట్ర జిపిఓ ల అధ్యక్షుడు జి.ఉపేందర్ రావు ఆదేశాల మేరకు జిపిఓల యూనియన్ ఎన్నికల సమావేశం తహశీల్దార్ కార్యాలయం లో శుక్రవారం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర జిపిఓ ల అధ్యక్షుడు మాట్లాడుతూ మఠంపల్లి మండలంలోని ఉన్న గ్రామాల జిపిఓ ల సంక్షేమం కోసం అన్ని వేళల పాటు పడుతానని తెలిపారు.అనంతరం మండల యూనియన్ బాడీ ను ఎన్నుకున్నారు.మండల అధ్యక్షులుగా ఏగురి ప్రకాష్ మట్టపల్లి జిపిఓ ఎన్నుకున్నారు.అదే విధంగా ఉపాధ్యక్షులుగా యామ సోమయ్య పెదవీడు జిపిఓ,కార్యదర్శి గా బొబ్బిలి అశోక్ చెన్నాయిపాలెం జిపిఓ,కోశాధికారిగా రెంటాల సందయ్య యాతవాకిల్లా జిపిఓ ఎన్నికయ్యారు.అలాగే కార్యవర్గ సభ్యులు ఎడ్ల మల్లయ్య మఠంపల్లి జిపిఓ, నిమ్మ కర్ణాకర్ చౌటపల్లి జిపిఓ,కందికొండ శేఖర్ బాబు రఘునాథపాలెం జిపిఓ,దుగ్గెబోయిన శ్రీనివాస్ అల్లిపురం జిపిఓ లను ఎన్నుకున్నారు.నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను తహసిల్దార్ యల్.మంగ రాథోడ్ అభినందించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ బాలరాజు, ఆర్ఐ శివ కుమార్,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లా పోలీసు ఉద్యోగుల కుటుంబ సభ్యులకు మేఘా హెల్త్ క్యాంప్

**సిబ్బంది ఆరోగ్యం పరిరక్షణ సంక్షేమం కొరకు జిల్లా ఎస్పి కృషి**

**పోలీస్ అధికారులు, సిబ్బంది ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి**

**జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్**

**నల్గొండ టౌన్ నవంబర్ 28 (ప్రజా జ్యోతి)**

పోలీస్ అధికారులు,సిబ్బంది వారి కుటుంబ సభ్యుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని,వారి ఆరోగ్య పరిరక్షణలో భాగంగా జిల్లా ఎస్పి సంకల్పంతో అపోలో,రినోవా, మెడికవర్, మ్యాక్స్ విజన్ , రైన్బో చిల్డ్రన్,క్లౌ డెంటల్,ఇండియన్ మెడికల్ అసోసియేషన్, జిజిహెచ్ నల్లగొండ హస్పటల్ డాక్టర్ల వారి సహకారంతో ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయ%శీ%లో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో అధికారులకు,సిబ్బందికి వారి కుటుంభం సభ్యులకు నిపుణులైన కార్డియాలజిస్ట్, ఆర్థోపెడిక్, జనరల్ ఫిజీషియన్, జనరల్ సర్జరీ, గైనకాలజిస్ట్, గ్యాస్ట్రాలజీ, డెర్మటాలజీ, పీడియాట్రిషన్, ఆంకాలజీ,ఈయన్టీ, పల్మనాలజీ,దంత సంబంధిత వైద్యులతో సుమారు 2000 మంది సిబ్బందికి బిపి, షుగర్, ఈసీజీ, 2 డి.ఈకో, పి.ఎఫ్టి, బి.ఎండి డిజిటల్ ఎక్సరే లాంటి పరీక్షలు నిర్వహించి వైద్యులు తగు సూచనలు, సలహాలు అందించి కెమిస్ట్రీ అండ్ డ్రగిస్ట్ వారి సహకారం తో మందులు



అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..శాంతి భద్రతల పరిరక్షణలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి విది నిర్వహణలో ఒత్తిడి కారణంగా సమయానికి ఆహారం నిద్ర లేకపోవడం వలన అనేక రకాల ఆరోగ్య సమస్యల బారిన పడే అవకాశం ఉంటుందనీ అన్నారు. ముఖ్యంగా సిబ్బంది విధులతో పాటు ఆరోగ్య దృష్ట్యా పలు జాగ్రత్తలు పాటించాలనీ అన్నారు. ప్రతి రోజూ వ్యాయామం, నడక, యోగాలాంటివి రోజువారీ దిన చర్యలో బాగం చేసుకోవాలని అన్నారు. విధి నిర్వహణే కాకుండా సిబ్బంది వారి సంక్షేమం కొరకు ఉచిత హెల్త్ క్యాంపు లు నిరహిస్తున్నామని అన్నారు. గత సంవత్సరం నిర్వహించిన మెడికల్ క్యాంపులో 8 మందికి గుండె సంబంధిత వ్యాదులు ఉన్నాయని గమనించి సరైన చికిత్స అందించి కాపాడడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని మరియు వైద్యుల సలహాలు సూచనలు పాటించాలని సూచించారు. ఈ యొక్క హెల్త్ క్యాంపుకు సహకరించిన టి. సాయి కిరణ్ ఏజియం కార్పొరేట్ సర్వీసెస్ రెనోవా హాస్పటల్స్ హైద్రాబాద్ మరియు ఐ.ఏం.ఏ ప్రెసిడెంట్ డాక్టర్ రమేష్ డాక్టర్ పుల్లారావు, డాక్టర్ రాజేష్ బొల్లం మెడికల్ అంకలాజిస్ట్ అండ్ ఎక్సక్యూటివ్ డైరెక్టర్,డాక్టర్ రవీంద్రనాథ్ సి.ఓ.ఓ రెనోవా హాస్పిటల్ తదితర వైద్యులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రేపు మిర్యాలగూడ






డివిజన్ పరిధిలోనీ సిబ్బందికి హెల్త్ క్యాంప్ నిర్వహించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ ఎస్పీ రమేష్,ఎస్.బి డియస్పి మల్లారెడ్డి,నల్లగొండ డీఎస్పీ శివ రాం రెడ్డి,ఏ.ఆర్ డీఎస్పీ శ్రీనివాస్, డాక్టర్ ఉదయభాస్కర్, సుదీర్, ఆర్థోపెటిక్, డాక్టర్ సాయి సందీప్ పాలమానాలాజిస్ట్, అంకలాజిస్ట్ డాక్టర్ సాయి, డాక్టర్ సుజాత గైనకాలగిస్ట్, డాక్టర్ డేవిడ్ ప్రిడియాట్రీషన్, ఐ.యం.ఎ ప్రసిడెంట్ డాక్టర్ రమేష్,డాక్టర్ పుల్లారావు,డ్రగ్ అండ్ కెమిస్ట్రీ ప్రెసిడెంట్ పరమాత్మ సిఐలు రాఘవరావు, మహా లక్ష్మయ్య,రాజశేఖర్ రెడ్డి,శ్రీను నాయక్, రఘువీరారెడ్డి, ఆర్ఐలు సంతోష్,శ్రీను, నరసింహ, ఎస్ఐలు, సైదులు, గోపాల్ రావు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలోచన మార్చుకుంటే వ్యవసాయం కూడా బంగారు పంట

ఆయిల్ ఫామ్ సాగులో అందరికీ ఆదర్శంగా నిలిచిన రైతు

గరిడేపల్లి,నవంబర్ 28(ప్రజా జ్యోతి):

ఆలోచన మార్చుకుంటే వ్యవసాయం కూడా బంగారు పంటగా మారుతుందని ఈ రైతు మరోసారి నిరూపించారు. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామానికి చెందిన మండవ వీరయ్య రైతు వరి పొలంలో నుండి ఆయిల్ ఫామ్ వైపు దృష్టి సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచాడు.తన ఐదు ఎకరాల వరి పొలంలో కొత్తగా ఆయిల్ ఫామ్ పంట సాగు చేయాలని జరిగింది.ఈ సందర్భంగా ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్,అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సదస్సులో ఆర్టికల్చర్ ఆఫీసర్ ప్రదీప్తి మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు వైపు దృష్టి సారించి,ఆధునిక వ్యవసాయ పద్ధతులతో మంచి లాభాలు సాధిస్తూ, గ్రామానికే కాదు సమీప ప్రాంతాల రైతులకు కూడా కొత్త మార్గదర్శకుడిగా మారుతున్నాడని అన్నారు.ఆయిల్ పామ్ చెట్లను సాధారణ పంటలతో పోలిస్తే ఎక్కువ ఆదాయాన్ని ఇవ్వగల పంటగా గుర్తించిన ఈ కృషిశీలుడు,శాస్త్రీయ పద్ధతులతో సాగు సాగించి అద్భుత ఫలితాలు సాధించారు.నీటి నిర్వహణ నుండి పోషకాలు,పొలం పరిశుభ్రత వరకు ప్రతి దశలో కచ్చితత్వంతో వ్యవహరించి, తక్కువ శ్రమతో ఎక్కువ దిగుబడి పొందగలరని నిరూపించారు.స్థానిక వ్యవసాయాధికారులు కూడా ఈ విజయాన్ని అభినందిస్తూ,ఆయిల్ పామ్ పంట ప్రాధాన్యతను అవగాహన చేయడంలో ఇతని పాత్ర ఎంతో గొప్పదని తెలిపారు.ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ ఆఫీసర్ ప్రదీప్తి,ఏవో ప్రియతమ్,ఏఈఓ మనోజ్,పిఎసిఎస్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ జె.కమల,పిఎసిఎస్ సీఈవో ఉపేందర్, పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ డిస్ట్రిక్ట్ మేనేజర్ హరీష్,ఫీల్డ్ ఆఫీసర్ శ్రీరామ్, ఫీల్డ్ అసిస్టెంట్లు వీరబాబు,జగన్ మరియు రైతులు పాల్గొన్నారు.



# ఎక్సైజ్ కార్యాలయం ముందు ధర్నా చేసిన అఖిలపక్ష నాయకులు

మోత్కూర్ నవంబర్ 28 (ప్రజాజ్యోతి) యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ జిల్లా కలెక్టర్ కిసమస్యలు చెప్పుకున్న నిమ్మకు నీరెత్తినట్టు ఉన్న ఎక్సైజ్ అధికారులు కార్యాలయం ముందు ధర్నా చేసిన అఖిలపక్ష నాయకులు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా బాబు జ్యోతిరావు పూలే విగ్రహం ఎదురుగా



రెండు వైన్స్ లను దూరంగా ఏర్పాటు చేయాలని సమీపంలో డిగ్రీ కాలేజ్ అదే దారిలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ రిక్వెస్ట్ బస్ స్టాప్ ఉండడం వలన మహిళలకు విద్యార్థులకు భయాందోళన స్థితి ఉందని సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న అధికారుల స్పందన శూన్యమైందని 15 రోజుల కిందట జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేసి ఎండోస్మెంటు పంపించినా కూడా అధికారుల తీరు మారలేదని జిల్లా కలెక్టర్ మాటకు కూడా స్పందన లేక పోతే ఇంకెవరికి చెప్పుకోవాలని నాయకులు మండిపడ్డారు అక్కడ మద్యం షాపులు తీస్తే మేము న్యాయస్థానాని ఆశ్రయించడానికి కూడా వెనక్కి పోమని హెచ్చరించారు ప్రజలకుతీవ్రమైన ట్రాఫిక్ ఇబ్బందులుకూడా కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టించుకోకపోతే మోత్కూర్ ప్రజలనుండే మద్యం షాపులను బహిష్కరించే ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బయని పిచ్చయ్య. అవిశెట్టి ఆవిలిమల్లు ఎడ్ల నరేష్ పోనాబోయిన రమేష్ అన్నెపు వెంకట్ ఘనగాని నరసింహ బొమ్మగాని బయ్యని రాజు బాలెమ్ల మధు ఉప్పలయ్య మరాఠీ అంజయ్య కురిమిళ్ళ రాములు బోయిన ఉప్పలయ్య మెంట నాగేష్ మందుల సురేష్ బోల్లి యాదగిరి గుండు శీను పల్లపు సమ్మయ్య పూగురువుల యాదగిరి శ్రీరాములు ప్రభాకర్ టైలర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆరుగురు పేకాటరాయులు అరెస్టు

**నాగారం నవంబర్ 28 ప్రజా జ్యోతి.**

నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గుట్ట పరిసర ప్రాంతాల్లో పేకాట ఆడుతున్న ఆరుగురు పేకాటరాయుల్లను అరెస్ట్ చేసినట్లు ఎస్ ఐ చిరంజీవి తెలిపారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలు అణిచివేయడంలో పోలీస్ శాఖ పటిష్టంగా పనిచేస్తుంది అని అన్నారు. మధ్యాహ్నం సమయంలో నమ్మదగిన సమాచారం పై ఎస్సై తన సిబ్బంది తో దాడి చేసి పట్టుకున్నారు. జూదరుల నుండి



24,400 రూపాయల నగదు, నాలుగు ద్విచక్ర వాహనాలు 5 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాల చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

# ఎన్ పి ఎల్ 6ను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి

## ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్

## నల్లగొండలో ఎన్ పి ఎల్ 6 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**నల్లగొండ నవంబర్ 28 (ప్రజా జ్యోతి)**



ప్రతిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలతో పాటు క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్ అన్నారు. గురువారం నల్గొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల గ్రౌండ్లో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డితో కలిసి ఎన్ పి ఎల్ 6 నల్లగొండ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను ఎమ్మెల్సీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి పోటీలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఇందులో నైపుణ్యం సాధించిన క్రీడాకారులు ఐపీఎల్ లాంటి టోర్నమెంట్ లో పాల్గొనడానికి అవకాశం లభిస్తుందన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడంతో పాటు ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. అభివృద్ధిలో నల్లగొండ మినీ హైదరాబాద్ ల ముందుకు పోతుందని తెలిపారు. ప్రతిక్ ఫౌండేషన్ ద్వారా ఇలాంటి టోర్నమెంటును నిర్వహించడం పట్ల ఆర్గనైజర్స్ ను అభినందించారు. నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మాట్లాడుతూ.. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా నిర్వహించే ఎన్ పి ఎల్ క్రికెట్ టోర్నమెంట్ కు విశేష స్పందన లభిస్తుందన్నారు. ఎన్ పి ఎల్ 6 టోర్నమెంట్ తో 20 రోజులపాటు క్రీడాభిమానులకు పండగ అన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన ప్రథమ విజేతకు రూ. 2,22,222, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ. 1,11,111 నగదు బహుమతిని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతులు మీదుగా అందచేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు ప్రదీప్ నాయక్, కేసాని వేణుగోపాల్ రెడ్డి, టోర్నమెంట్ ఆర్గనైజర్స్ బోనగిరి ప్రభాకర్, ముత్తినేని నాగేశ్వరరావు, పాలకూరి శ్రీధర్, సుదరగోని రమేష్, సయ్యద్ అనష్, సముద్రాల శంకర్, పోగుల సాయి, నాళ్ళ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో కుమ్మరులు ఐక్యంగా రాజకీయంగా ముందుకు సాగాలి

## తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం (టి ఆర్ కె ఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏడుకొండల వెంకటేశం

**నల్గొండ నవంబర్ 28 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**



: నల్గొండ జిల్లా తెలంగాణ కుమ్మర సంఘం (టి ఆర్ కె ఎస్) జిల్లా కన్వీనర్ రాద్దారపు బిక్షపతి ఆధ్వర్యంలో శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రంలో జిల్లా కమిటీ ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం (టి ఆర్ కె ఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏడుకొండల వెంకటేశం, రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షుడు కంభంపాటి సత్యనారాయణ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు నడికుడ జయంత్ రావు నాయకత్వంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి దయానంద్, రాష్ట్ర కోశాధికారి ఆమంచి రాజలింగము, రాజకీయ విభాగం రాష్ట్ర అధ్యక్షులు రాచకొండ క్రిష్ణయ్య, యువత విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఏరుకొండ శ్రీనివాస్, సూచనలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. నల్లగొండ జిల్లాలో జరిగే స్థానిక సంస్థల, గ్రామపంచాయతీ ఎన్నికలలో 6 నియోజకవర్గాలు 33 మండలాలలో ఉన్నటువంటి గ్రామాలలో వార్డు మెంబర్లుగా, సర్పంచులుగా పోటీ చేస్తున్నటువంటి మన కుమ్మర కులస్తులకు ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. పోటీ చేసే కులస్తులకు ఆ గ్రామాలలో ఉన్నటువంటి కులస్తులు ముందుండి వెన్నుదన్నుగా నిలిచి వారి గెలుపులో భాగస్వాములు కావాలని, అలాగే ఎలాంటి బేషజాలకు పోకుండా మనలో మనం ఐక్యంగా ఉండి రాజకీయంగా ఎదగాలని కోరారు. కుమ్మర కులస్తులందరూ ప్రతి గ్రామంలో సర్పంచులుగా వార్డు మెంబర్లుగా పోటీ చేసి రాజకీయంగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ గంగాధర వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు నీలకంఠం శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు కంచర్ల రాము, నిదానంపల్లి వెంకటస్వామి, బత్తుల కృష్ణయ్య, తాడూరి చంద్రం, నిమ్మనగోటి సత్తయ్య, ఆర్రూరి బాల నర్సయ్య, చిట్టిమల్ల ఆంజనేయులు, జిల్లా మహిళా కన్వీనర్ ఎగిరిశెట్టి అనిత శ్రీశైలం, యువత విభాగం జిల్లా కన్వీనర్ ఏరుకొండ హరి, వృత్తిదారుల విభాగం జిల్లా కన్వీనర్ ఆమంచి శరత్, రాజకీయ విభాగం జిల్లా కన్వీనర్ సిలువేరు దుర్గయ్య, ఉద్యోగ విభాగం జిల్లా కన్వీనర్ చేతరాజుపల్లి రాము, నల్లగొండ నియోజకవర్గ కన్వీనర్ నిమ్మనగోటి శ్యాంప్రసాద్, నాగార్జునసాగర్ నియోజకవర్గ కన్వీనర్ ఎలిజాల వెంకన్న, మునుగోడు నియోజకవర్గ కన్వీనర్ సిలివేరు సత్తయ్య, నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ నిమ్మనగోటి వెంకన్న, మిర్యాలగూడ నియోజకవర్గ కన్వీనర్ ధూపాట పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

వలిగొండ నవంబర్ 28(ప్రజాజ్యోతి ప్రతినిధి)

ప్రస్తుతం జరగనున్న పంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (పంచాయతీ రాజ్) భాస్కర్ రావు అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో రైతువేదికలో నిర్వహించిన ఎన్నికల అధికారుల శిక్షణ తరగతుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులు బాధ్యతాయుతంగా పంచాయతీ ఎన్నికలను 100% పూర్తి చేయాలని, ప్రతి ఉద్యోగి సమయ పాలన పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జలంధర్ రెడ్డి, తహశీల్దార్ దశరథ, ఎంఈవో భాస్కర్ , ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

